శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# యోగాతో పరిపూర్ణ జీవనం సాధ్యం

- వన్ ఎర్త్, వన్ హెల్త్ నినాదంతో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- రాష్ట్రంలో 2 కోట్ల మంది.. జిల్లాలో 11 లక్షల మంది యోగ సాధన కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు సీఎం చంద్రబాబు కృషి
- ఎంపీ వేమిరెడ్డి
- జిల్లాలో 7000 ప్రదేశాలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 21, ప్రభాతవార్త** యోగా నిత్య జీవితంలో భాగం కావాలని, యోగాతో సంపూర్ణ ఆయురారోగ్యాలు సమకూరతాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకం రెడ్డి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు పరిధిలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో అధికారులు వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా సాధనలో పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015 జూన్ 21వ తేదీన యోగ దినాన్ని ప్రారంభించారని అప్పటి నుండి నిరవధికంగా జూన్ 21 న ప్రతి సంవత్సరం యోగా దినోత్సవ వేడుకలను జరుపు కోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది వన్ ఎర్త్, వన్ హెల్త్ నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ ఏడాది యోగాకు రాష్ట్రంలో 2 కోట్ల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, జిల్లాలో 11 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నాం న్నారు. జిల్లాలో దాదాపు 7000 వేల ప్రాంతాల్లో యోగా సాధన చేస్తుండటం గొప్ప విషయమ న్నారు. యోగా వల్ల హెల్త్, వెల్త్ మరియు హ్యాపీ నెస్ ఏర్పడుతుం దన్నారు. యోగ వల్ల కొన్ని శారీరక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే వారి పిల్లలకు యోగాసనాలు నేర్పించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో యోగ ప్రాచుర్యం పొందిందని, ఇతర దేశాలు కూడా యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జిల్లాలో యోగ కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా యంత్రాంగా న్ని ఆయన అభినందించారు. యోగ వల్ల శరీరంలోని ప్రతి అవయవాలు కదిలి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా సాధన చేయాలని ఆకాంక్షించారు.

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్** మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో 7000 ప్రదేశాలలో సంసిద్ధులైన యోగా ట్రైన్లర్లతో ఈరోజు నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నా రు. జిల్లాలో సుమారుగా 11 లక్షల మంది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. డివిజనల్ స్థాయిలో మరియు మండల, గ్రామ స్థాయిలో యోగా కార్యక్రమాలు నెలరోజులు పాటు నిర్వహించుకోవ డం జరిగిందన్నారు. ఈ రోజు సు మారుగా పదివేల మంది ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో యోగాకార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు.



**కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి** మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచి పోతాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు వ్యాఖ్యతగా వ్యవహరించగా జిల్లా నోడల్ అధికారిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ఆర్. కె. యతిరాజు వ్యవహరించారు. సెలీనా, అరుణ సారథ్యంలో యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎవెన్యూ స్కూల్ విద్యార్థినులు సహస్ర, లయ శ్రీ, జనన్యా తదితరులు నిర్వహించిన యోగ విన్యాసాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. అదేవిధంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హోల్డర్ అరుణ నిర్వహించిన ఏకపాద పద్మాసనం అలరించింది. కార్యక్రమం అనంతరం యోగా కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, ట్రైనర్లు సుకన్య, శైలజ, పద్మజ ,ప్రసూన, గాయత్రి, ప్రసన్న తదితరులను గౌరవించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, డి ఆర్ ఓ ఉదయభాస్కర్, ఆయుష్ శాఖ అధికారి గోవిందప్ప, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మోహన్ రావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జనసేన నాయకులు నూనె మల్లికార్జున్, గునుగుల కిషోర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర లక్ష్యం



**చేజర్ల జూన్ 21 ప్రభాతవార్త** ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడులోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన శనివారం యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం దేశం గర్వించ దగ్గ విషయం అని తెలిపారు. యావత్ ప్రపంచమంతా మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుడ కృషి,పట్టుదలతో యువనేత నారా లోకేష్ సంకల్పంతో ఈకార్యక్రమం ఘనంగా జరిగిందని అన్నారు. యోగా చేయడం ద్వారా వచ్చే ఫలితాలను ప్రభుత్వం విశాఖ పట్టణం వేదికగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమంతో దేశమంతా మనవైపు గమనిస్తుందని అన్నారు. యోగా అనేది శారీరకంగా,మానసికంగా దృఢంగా నిలబెట్టే ప్రాచీన భారతీయ సంపద అని దీనిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు. యువతలో ఆరోగ్య వంతమైన జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించేందుకు యోగా దోహదపడుతుందని అన్నారు. జీవితం లో ఒత్తిడిని జయించాలంటే యోగా సరైన మార్గం అని తెలిపారు. అనేక ఆలయాలలో నిర్వహించిన ఆ యో సెషన్లు ఆలయ అధికారులు భక్తులు,స్థానిక యువత ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారని మంత్రి ఆనం తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం : మంత్రి ఆనం





**ఆత్మకూరు, జూన్21, ప్రభాతవార్త :** ఆత్మకూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అనుమసముద్రంపేటకు వెళ్ళే రోడ్డు దర్గా ఆర్చి వద్ద యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని నేషనల్ హైవే అథార్టీ, ఆర్అండ్‌బి, పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతూ ఈనెలలో కృష్ణపట్నం-హుబ్లీ జాతీయ రహదారి 67నుంచి అనుమసముద్రంపేట దర్గాకి వెళ్ళే ఆర్చి రోడ్డు వద్ద ఒకే ప్రాంతంలో ఒకే తరహాగా మూడు ప్రమాదాలు జరగడం దురదృష్టకరంగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన అన్ని ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించినట్లు మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇటీవల తాను రాసిన లేఖపై నేషనల్ హైవే అథార్టీ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారన్నారు. అవసరతమైతే ఆర్అండ్‌బి మంత్రి , స్టేట్ హైవే అథార్టీతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. దర్గా రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు , రేడియం పెయింటింగ్, జాతీయ రహదారిపై వహణాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని , సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా అందించామన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ప్రమాదాల తీవ్రత , సంఖ్య తగ్గిందన్నారు. ఈసంఖ్యను ఇంకా తగ్గించి ఒక్క ప్రమాదం కూడా జరగకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.

**దేవాదాయ శాఖలో నూటికి నూరు శాతం హామీలు అమలు** ఈ సందర్భంగా మంత్రి దేవాదాయ శాఖ గురించి మాట్లాడుతూ తిరుమలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు దేవాదాయ శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే అనిన ఆలయాలకు పాలకవర్గాలను నియమిస్తున్నామని , ప్రతి పాలకవర్గంలో ఒక బ్రాహ్మణుడు , ఒక నాయి బ్రాహ్మణుడికి స్థానం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 5కోట్లు ఆదాయం దాటిన ప్రధాన ఆలయాల్లో , శుచి,రుచి గల అన్న ప్రసాదాన్ని భక్తులకు నాణ్యతాప్రమాణ్యాలతో అందించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కామన్‌గుడ్‌ఫండ్ కింద 25లక్షలు నుంచి కోటి రూపాయల వరకు ఆలయాల మరమ్మత్తులు , పునర్నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. నూతనంగా 481ఆలయాలకు ధూపదీప నైవేధ్యం కింద 10వేల రూపాయలను మంజూరు చేశామన్నారు. అర్చకులకు 10నుంచి 15వేల రూపాయలు గౌరవేతనాన్ని పెంచామన్నారు. వేద విద్యనభ్యసించి సర్టిఫికేట్ కలిగిన 600మందివేద విద్యార్థులకు ప్రతినెల 3వేల రూపాయల వంతున మూడు సంవత్సరాల పాటు అందిస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ చందర్, నేషనల్ హాఃవే డిప్యూటీ మేనేజర్ సుదాన్షకుమార్, ఆర్‌డిఓ పావని, కమీషనర్ గంగాప్రసాద్, డియస్పీ వేణుగోపాల్, తహసిల్దార్ పద్మజ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార సమాచారం కోసం కాల్ సెంటర్

- నెంబర్ 1100కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు - జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 21, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టర్ కార్యాలయం, తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజనల్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏదశలో వుందో సమాచారం తెలుసు కోవటం కోసం కాల్ సెంటర్ నెంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రమోషన్లు లేకుండా బదిలీలు మాకొద్దు

### కమిషనర్ కు సచివాలయం ఉద్యోగుల జేఏసీ వినతిపత్రం




**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 21 ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన జీవో నెంబర్ 5 ను నిరసిస్తూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నెల్లూరు కమిషనర్ వై.ఓ నందన్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ జీఓ నెం 5 లో వివాదాస్పదంగా ఉన్న సొంత మండలాలలో ఐదు సంవత్సరాలు పూర్తయిన వారిని తప్పనిసరిగా బదిలీలు చేయడం సరైనది నిర్ణయం కాదని వారు ఆవేదన చెందారు. పెద్ద పెద్ద గెజిటెడ్ ఆఫీసర్స్ లేనటువంటి ఈ నిబంధనలు క్షేత్రస్థాయిలో గొప్పగా పని చేస్తున్నటువంటి మా సచివాలయం ఉద్యోగుల పైన ఈ వివక్ష తగదన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 5 లో ఉన్నటువంటి సొంత మండలాలలో ఐదు సంవత్సరాల పూర్తయిన వారిని బదిలీలు చేయాలి అనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సచివాలయం ఉద్యోగులు 8, కోటి,సంధ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో వీఆర్ హైస్కూల్ ప్రారంభం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు వీఆర్ హైస్కూల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధునీకరణ పనులు చివరి అంకానికి చేరుకున్నాయి. శనివారం వీఆర్ హైస్కూల్లో శరవేగంగా జరుగుతున్న పనులను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. నిరూపయోగంగా మారిన కాలేజీ భవనాలను పరిశీలించి అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్, ప్లే ఎక్విప్ మెంట్‌లను మంత్రి పరిశీలించారు. ఆకర్షణీయంగా తయారైన క్రీడా మైదానం చూసి హర్షం వ్యక్తం చేశారు. క్లాస్ రూముల్లో డిజిటల్ బోర్డ్స్, లేటెస్ట్ ఫర్నిచర్, ఆకర్షణీయమైన పెయింటింగ్స్ ఏర్పాటుపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. అందరూ ఆశ్చర్య పడేలా వీఆర్ హైస్కూల్ ను సిద్ధం చేసిన ఎన్సీసీ సిబ్బందిని అభినందించారు. మంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రారంభానికి ముస్తాబవుతున్న పేదపిల్లల సరస్వతీ నిలయం పట్ల మంత్రి నారాయణ చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నడి బొడ్డులో ఉన్న వీఆర్ హైస్కూల్‌ని గత ప్రభుత్వం అనాలోచితంగా మూసేసిందని మండిపడ్డారు. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు వీఆర్‌సీలో ఇంటర్ రెసిడెన్సియల్ పెట్టి 300 మందికి విద్యా బుద్ధులు నేర్పామని గుర్తు చేశారు. దాని ఫలితంగా అప్పట్లో ఐఐటీ, ఎన్ఐటీలలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అలాంటి హైస్కూల్‌ని గత ప్రభుత్వం మూసివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తాను చదివిన స్కూల్‌కి పూర్వ వైభవం తెస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్నారు. ఆ మాట ప్రకారం వీఆర్సీ హైస్కూల్‌ని అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వీఆర్సీని అద్భుతంగా తీర్చిదిద్దిన ఎన్సీసీ సిబ్బందితో పాటు తన కుమార్తెలను అభినందిస్తున్నట్లు తెలియజేశారు. మరో నాలుగు రోజుల్లో వీఆర్ హైస్కూల్‌కు సంబంధించి 100 శాతం పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ నెల 30 నుంచి స్కూల్‌లో క్లాస్‌లు ప్రారంభం కానున్నాయని ప్రకటించారు. సీఎం చంద్రబాబునాయుడి చేతుల మీదుగా భవనాల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## యోగా నిత్య జీవితంలో ఒక భాగం కావాలి





**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** యోగా అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని యోగాతోనే పరిపూర్ణ జీవనం సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రజల్లో యోగాపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మానవుని యొక్క సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి పాఠశాలలో రోజూ ఒక గంట విద్యార్థులకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగా సాధన చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. యోగా చేయడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన నిర్వాహకులను, కూటమి నాయకులను ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డీఎల్‌పీవో డాక్టర్ పి. రమణయ్య, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ వై. విజయ,పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, సీనియర్ పార్టీ నేతలు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, గాదిరాజు సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, జి. అశోక్‌కుమార్, శ్రీనివాసులు, బాలరవి, వెంకట్, సుధాకర్, సుబ్బానాయుడు, జెట్టి మదన్‌రెడ్డి, . బెల్లంకొండ విజయకుమార్, సాయిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ,మదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జహంగీర్, కూటమి నేతలు పోలిశెట్టి వెంకటసుబ్బారావు, అల్తాఫ్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పురాతన ఆలయాన్ని సందర్శించిన ఆనం



**చేజర్ల జూన్ 21 ప్రభాతవార్త** చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ సమీపంలో పెన్నానది ఒడ్డున ప్రాచీన శైవ క్షేత్రాన్ని శనివారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ఆలయం తెలువారి గొప్ప సంస్కృతి,ఆధ్యాత్మిక పరంపరకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఇలాంటి ఆలయం నెల్లూరు జిల్లా చేజర్ల మండలం పెరుమాళ్ళపాడు గ్రామ సమీపంలో పెన్నానది ఒడ్డున ఉండడం జిల్లాకే తమమానికమని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఇటువంటి ప్రాచీన దేవాలయాలను పూర్వ చరిత్రను, పవిత్రలను, నిలబట్టే దిశగా పనిచేస్తుందని అన్నారు. ఇంత ఘనమైన చరిత్ర కలిగిన ఆలయం యొక్క సంరక్షణ, అభివృద్ధికి తగిన చర్యలు తీసుకునే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే గ్రామస్తులు కూడా ఆలయ పునర్నిర్మాణం పునః పూజల నిర్వహణ కోసం ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. అలాగే దేవాదాయ శాఖ పరిధిలో తీసుకునే విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి పునుర్దరణ కార్యక్రమాలు చేపట్టే దిశగా అధికారులకు ఆదేశాలు జారిచేస్తామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో స్దానిక నేతలతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**నెల్లూరు క్రైం, జూన్ 21, ప్రభాతవార్త :** జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు స్థానికపోలీస్ పరేడ్ మైదానంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగ అనేది ఆధ్యాత్మిక సమాజంలో కొన్ని వందల ఏళ్ళ నుండి భారతీయ వారసత్వ సంస్కృతిలో భాగమని, మనం ప్రపంచానికి అందించిన విలువైన బహుమతుల్లో ఒకటని అతిథులు పేర్కొన్నారు. యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరుస్తుంది. యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతీ ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగ గురువు మురళి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది 100 మంది సామూహిక యోగాసనాలు చేశారు. అనంతరం యోగ గురువును సన్మానించారు. యస్.బి. డిఎస్పి శ్రీనివాస రావు, రూరల్ డిఎస్పిగట్టమనేని శ్రీనివాసరావు, హోంగార్డ్స్ డిఎస్పి వెంకటరమణ, ఏఓ చంద్రమోళి, ఎఓ ఖతీజాబేగం, సూపరింటెండెంట్ శిరీష, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి, డిసిఆర్‌బి సిఐ రామారావు, ఎస్సీ, ఎస్టీ సెల్1 సిఐ శజగన్మోహన్ రావు, ఆర్ఐలు అంకమరావు, రాజారావు, పౌల్ రాజ్ సూపరింటెండెంట్స్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, జూన్ 21, ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకి బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఒరిస్సా రాష్ట్రం నుండి అక్రమంగా గంజాయిని తీసుకువచ్చి నెల్లూరులో విక్రయాలు జరిపే వ్యక్తిని సంతపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నగర డిఎస్పి సింధు ప్రియ తెలిపిన కథనం మేరకు ఒరిస్సా రాష్ట్రం కెందూజల్ జిల్లా బాలిపల్ గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్ బోల్ అనే వ్యక్తి నగరంలోని హరినాథపురం సమీపంలో తాత్కాలికంగా నివాసం ఉంటూ ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి తీసుకువచ్చి నెల్లూరులో విక్రయాలు జరుగుతుంటాడు. జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాలతో, డీఎస్పీ పర్యవేక్షణలో సంతపేట సీఐ దశరథ రామారావు ఎంజాయ్ విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో శనివారం నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ పడమర వైపున గంజాయిని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ప్రశాంత్ కుమార్‌ను సీఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి ఒక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ ఘనపరిచిన సంతపేట పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



# మఠం భూమి ఆధారాలు చూపించండి

**- మాజీ ఎంపీ ఆదాల - నిరాదారంగా నిందలు వేస్తే సహించేది లేదు అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు**



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త** కనుపర్తిపాడు పరిధిలో సర్వే నెంబర్ 295లో భూమి అహోబిలం మఠం వారిదేనని వాళ్ళ దగ్గర ఎటువంటి ఖచ్చితమైన రెవెన్యూ రికార్డ్స్‌తో కూడిన రుజువులు లేవని నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. వారి దగ్గర రుజువులు ఉంటే కలెక్టర్ దగ్గరికి వెళ్లవచ్చు, సివిల్ న్యాయస్థానాలకి వెళ్ళవచ్చు, లేదా ఎవరైనా పెద్ద మనుషుల వద్దకు వెళ్లవచ్చు ఇన్ని అవకాశాలు ఉన్నప్పటికీ కేవలం వారి ఆశ్రమంలో ఎక్కడో రాసి ఉందన్న అంశాన్ని పట్టుకొని తన వద్దకు వచ్చి డబ్బులు అడగడం న్యాయం కాదని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తన కలిసిన అహోబిలం మఠం పూజారి వరదరాజన్‌కు అందుకు సంబంధించిన ఏమైనా రుజువులు ఉంటే తీసుకోరా పరిశీలిస్తానని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. గత రెండురోజులుగా తనపైన, తన పొలంపై నిరాధార ఆరోపణల ప్రచారం జరుగుతుండడం బాధాకరమని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కేవలం ఉదయం నుండి సాయంత్రంలోపు అన్ని ఫెక్ పత్రాలు సృష్టించి తన పొలం మాది కాదని వేరొకరికి చెందినది అని దౌర్జన్యంగా బోర్డులు పెట్టడం అనేదితాను ఇంతవరకు ఎప్పుడు ఎక్కడ చూడలేదని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం నెల్లూరులోని రామ్మూర్తి నగర్ లోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హడావుడిగా తహశిల్దారు ఒక ప్రకటన చేయడం, వీఆర్వో నేరుగా పొలం దగ్గరికి వెళ్లి తన పొలం వేరొకరిది అనే విధంగా బోర్డు నాటి ఫోటోలు తీయించుకోవడం ఇంతవరకు ఎక్కడా చూడలేదన్నారు. తన పొలంలోకి వచ్చే ముందు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక పద్ధతి ఉంటుందని, నోటీసులు ఇవ్వాలని అటువంటిది ఏది కూడా రెవెన్యూ అధికారులు పరిగణలోకి తీసుకోకుండా ఈపొలం ఇంకొకరిది అని హడావుడిగా రాత్రికి రాత్రే ప్రకటనలు చేయడం దారుణమన్నారు. వారి పైన న్యాయస్థానంలో ప్రైవేట్ కేసు వేస్తున్నామని మాజీ ఎంపీ ఆదాల చెప్పారు. సర్వే నెంబరు 295లో 1954లో పొన్నవోలు దశరథరామి రెడ్డి, పొన్నవోలు వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఈ పొలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు కూడా తన వద్ద ఉన్నాయని మీడియా సమావేశంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చూపించారు. పొన్నవోలు దశరథరామిరెడ్డికి 0.91 సెంట్లు, పొన్నవోలు వేణుగోపాల్ రెడ్డికి 0.91 సెంట్లు భూమిని కొనుగోలు చేయడం జరిగింది. పొన్నవోలు దశరథరామిరెడ్డి తన కుమార్తె అయిన సురా మంజులమ్మకు 0.91 సెంట్లు ఇవ్వడం జరిగింది. వేణుగోపాల్ రెడ్డికి వచ్చిన 0.91 సెంట్లు పొలంను 40 ఏళ్ల కిందట కనపర్తిపాడు నివాసి అయిన రామయ్యకు విక్రయించడం జరిగింది. ఆ పొలంను రామయ్య 2002లో మురళీకృష్ణమరాజు, కిలారి రమేష్ బాబు అనువారికి విక్రయంచేయడం జరిగిందని ఆయన వివరించారు. 2007లో మురళీకృష్ణమరాజు, కిలారి రమేష్ బాబు తదితరులు తనకు ఈ భూమిని విక్రయించారని అందుకు సంబంధించిన రెవెన్యూ డాక్యుమెంట్స్ ను మీడియా సమావేశంలో మీడియా ప్రతినిధులకు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి చూపించడం జరిగింది. 1954 నుండి నేటి వరకు రెవెన్యూ రికార్డు పరంగా పక్కగా డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ ఎవ్వరో ప్రోద్బలంతో అధికారులు తప్పుడు సమాచారాన్ని సృష్టించి తన ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అసత్య ప్రచారాలు చేయడం బాధాకరమన్నారు. నిజంగా ఏదైనా వివాదం ఉన్నట్లయితే ముందుగా నోటీసులు జారీ చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో స్థాయి వారితో విచారణ చేయించి తప్పు జరిగి ఉంటే అప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ ఎటువంటి సమాచారం లేకుండా, తనకు తెలియకుండా తన పొలంలో సంబంధంలేని వ్యక్తుల బోర్డు పెట్టడం ఏమిటని మాజీ ఎంపీ ఆదాల ప్రశ్నించారు. వ్యవహారంపై న్యాయస్థానంలో వారిపైన ప్రైవేటు కేసు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం తాను రెవెన్యూ రికార్డులు పరిశీలించగా సర్వే నెంబరు 295లోని భూమి తన పేరు మీదనే ఉందని అందుకు సంబంధించిన రికార్డులను మాజీ ఎంపీ ఆదాల మీడియా ప్రతినిధులకు అందజేశారు. అయితే రాత్రికి రాత్రే తహశిల్దారు ఎవ్వరి ఒత్తిడి వలనో ఒక ప్రకటన చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ఈ విధంగా అధికారులు రాజకీయ నాయకులకు భయపడిపోయి ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడడం వంటి సంఘటనలు చూడడం ఇదే మొదటిసారి అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వీఆర్వో, అహోబిలం మఠం సెక్రటరీ కేసీ వరదరాజన్ ఇరువురుపైన, తన ప్రతిష్ట దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపైన న్యాయస్థానంలో కేసు వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పోలీసులకు తాము కేసు ఇస్తే తీసుకోరని అందుకే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మాజీ ఎంపీ ఆదాల స్పష్టం చేశారు. మా పొలంలో దౌర్జన్యంగా బోర్డులు పెట్టి టాక్టర్ తో దునిస్తున్న నేపథ్యంలో అక్కడ ఉన్న మా మనిషి అడ్డుకుంటే అతను పైన తప్పుడు కేసులు పెట్టారన్నారు. డైక్లాయిడ్ ఉన్నవని కరెక్ట్ కాదని అందుకు సంబంధించిన రికార్డ్స్ అన్ని కరెక్ట్ గా ఉండాలన్నారు. మా అనుమతి లేకుండా మా పొలంలోకి రావడం చట్టరిత్యా నేరం ఆవ్యక్తులపైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ పొలం మాదేనని వారు రుజువు చేస్తే ఇచ్చేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, వేరొకరి పొలాలను ఆక్రమించుకోవలసిన దౌర్భాగ్యమైన దుస్థితి తమకు లేదని, తాను ఎప్పుడూ కూడా వేరొక ఆస్తిని లాక్కోవడం, దౌర్జన్యం చేయడం, కేసులు పెట్టడం కొట్టించడం, వంటి సంఘటనలు ఇంతవరకు జరగలేదని, అటువంటి అవసరం తనకు లేదని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిస్పష్టం చేశారు. ఈ సమావేశంలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మల్లు సుధాకర్ రెడ్డి, షేక్ మొయినుద్దీన్, శ్రీధర్ బాబు, ఆగాల శ్రీనివాస్ రెడ్డి, సందానీబాషా, వేల్పుల రజిని, షేక్ ఖలీల్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సోమిరెడ్డిని సత్కరించిన అమరా బ్రదర్స్



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని శనివారం సీనియర్ పాత్రికేయులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఓలేటి నాగేశ్వరరావు అకాలమృతికి సంతాపం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం అమరా బ్రదర్స్ ఆహ్వానం మేరకు కావలి పట్టణంలోని అమరా బ్రదర్స్ షాపుకు వెళ్లడం జరిగింది. అమరా సోదరులైన బిజెపి నాయకులు అమరా వెంకటసుబ్బారావు, టిడిపి కావలి పట్టణ మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తాలు ఆయనను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరు పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సన్నిబోయిన నారాయణ, సన్నిబోయిన కమల్, వేమూరి గణేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే యోగాకు ప్రాధాన్యతనివ్వాలి



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త :** ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాకు ప్రాధాన్యతనివ్వాలని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణ చేవూరు శ్రీదేవి తెలియచేశారు. 11వ అంతర్జాతీయ యోగాది నోత్సవం సందర్భంగా కావలి ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమే రకు ఎంపిడిఓ చేవూరు శ్రీదేవి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ యోగా కార్యక్రమంలో యోగా గురువులు కావలి మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులచే యోగాను సాధనచేయించారు.

## ఆరోగ్యం మహాభాగ్యం తహసిల్దార్



**కొడవలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు చేయడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక తహసీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాసనా కార్యక్రమాన్ని నార్త్ రాజుపాలెం శ్రీ త్యాగరాజు సంగీత కళాశాల లో మండలం, గ్రామ అధికారులతో యోగా కార్యక్రమం సందడి. తహసిల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనం చేయాలి తద్వారా ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో యోగాసనం



**విడవలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాసనాలలో భాగంగా శనివారం తహసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి, ఆదేశాల మేరకు పలు శాఖ అధికారులు యోగాసనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాసనం వలన అనారోగ్యానికి దూరమవుతారని, విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, ఎంపీపీ ఏ. కుల శేషమ్మ, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో యోగా దినోత్సవం



**మర్రిపాడు, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడులోని బాలుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్ ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎఎంసి చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొని యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. యోగా ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కూడిన అలవాటుగా చేసుకోవాలన్నారు. విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా యోగాను దినచర్యలో భాగంగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల మాజీ కన్వీనర్ శాఖమూరు నారాయణ, ఆరికట్ల పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి సికిందర్, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## భావితరాలకు ఇచ్చే ఆస్తి స్వచ్ఛమైన వాతావరణమే : ఎస్పీ జి.కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైమ్, జూన్ 21, ప్రభాతవార్త :** భావి తరాల వారికి మనం అందించే ఆస్తి స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణమేనని జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ పేర్కొన్నారు. ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా "నీరుమీరు" అనే అంశంలో భాగంగా కార్యాలయ ఆవరణలో ఎస్పీ స్వయంగా మొక్కలు నాటి, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి యోగ/ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్స్, పోలీస్ హాస్టల్, పోలీస్ కార్యాలయాల నందు మొక్కలు నాటి, స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాలు రాకుండా ప్రపంచం మనుగడతో పాటు, ప్రకృతి వైపరీత్యాలను నుండి కాపాడుకోగలమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం జిల్లా యస్.పి. పాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ మొక్కలను నాటి మొక్కల సంరక్షణ కొరకు బాధ్యతలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాస రావు, గట్టమనేని శ్రీనివాసరావు, సింధుప్రియ, హోంగార్డ్స్ డీఎస్పీ వెంకటరమణ, ఏఓ చంద్రమోళి, సూపరింటెండెంట్స్, ఇతర సిఐలు, ఆర్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వ్యాదులకూ ఔషదం యోగా :యంపిడిఓ ప్రత్యూష



**కలిగిరి, జూన్21, ప్రభాతవార్త;** మనిషిలో ఉన్న రుగ్మతలను తొలగించాలంటే యోగానే ప్రదానమని కలిగిరి మండల యంపిడిఓ ప్రత్యూష తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం యోగాథే కార్యక్రమంలో బాగంగా కలిగిరి మండలంలోని అన్ని పంచాయితీలు, సచివాలయాలు, పాఠశాలలు, తదితర చోట్ల యోగా కార్యక్రమం నిర్వహించి పెద్దఎత్తున ప్రజలు, అధికారులు, విధ్యార్దులు పాల్గొన్నారు. యోగా కార్యక్రమం ఒక యజ్ఞంలానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకున్నారు. కలిగిరి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యంపిడిఓ ప్రత్యూష మాట్లాడుతూ యోగా ప్రతిఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. యోగా చేయడం వల్ల మనిషిలో ఉన్న రుగ్మతలు తగ్గించుకోవచ్చన్నారు. ప్రజలు యోగాని దినచర్యగా ఉపయోగించుకోవాలన్నారు. కలిగిరి మోడల్‌స్కూల్లో జరిగిన యోగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్దులు యోగా కార్యక్రమాన్ని విబిన్న రూపాలలో ప్రదర్శించివలువురిని ఆకర్షించారు. అనంతరం యంపిడిఓ ఆద్వర్యంలోస్వచ్ఛ ఆంధ్ర;స్వచ్ఛ దివాన్ కార్యక్రమంలో బాగంగా ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. ఈకార్యక్రమంలో కలిగిరి సిఐ వెంకట రమణ, యస్ఐ, టిడిపి మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, యంఒఓ శ్రీనివాసులు, వెలుగు ఎపియం సుజాత, ఉపాధ్యాయులు ,నాయకులు, ప్రజలు , విద్యార్దులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌లో యోగా దినోత్సవం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త :** నెల్లూరులోని రెడ్ క్రాస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ గురునాథరావు ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు యోగా నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎమ్మెస్సార్ స్పెస్టిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురునాథరావు మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి యోగా అవసరమన్నారు.

## వ్యవసాయశాఖ కార్యాలయంలో ఘనంగా యోగా డే



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 21, ప్రభాతవార్త :** నెల్లూరులోని ఆర్డీఓ కార్యాలయ ఆవణంలో ఉన్న జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ డే లో ఉత్సాహంగా పాల్గొన్న యువత



**అల్లూరు, జూన్ 21 ప్రభాతవార్త:** అల్లూరు మండలంలో 117 కేంద్రాల్లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్ద ఎత్తున యువత. విద్యార్థులు.స్థానిక ప్రజలు. నాయకులు. యోగ ఔత్సాహికులు ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు. ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో నగర పంచాయతీ పరిధిలో 54 కేంద్రాల్లో సుమారు పదివేల మంది రూరల్ పరిధిలో 63 కేంద్రాల్లో 12316 మంది స్థానిక ప్రజలు. యువత యోగ ఔత్సాహికులు ఎంతో ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని. ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు నిత్యం యోగా చేయటం అలవాటు చేసుకోవాలని యోగా డే ను విజయవంతం చేసేందుకు సహకరించిన అధికారులకు. నాయకులకు. సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**వెంకటాచలం, జూన్ 21, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025 "ఒకే భూమికి - ఒకే ఆరోగ్యానికి యోగా" అనే అంతర్జాతీయ థీమ్‌తో యోగా సంఘంలో భాగంగా ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో ముందుగా వైజాగ్ లో జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వీడియో సందేశాల ప్రసారం చేశారు. తరువాత ప్రఖ్యాత సర్టిఫైడ్ యోగా మాస్టర్ మరియు ట్రైనర్ శ్రీ కె. భార్గవ్ కృష్ణ గారి నేతృత్వంలో సాధారణ యోగా ప్రోటోకాల్ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై హరిత యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పచ్చదనాన్ని ప్రోత్సహించేందుకు మొక్కలు నాటారు. యోగా సాధనతోపాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే. సునీత మాట్లాడుతూ, యోగా ఆరోగ్యానికి మార్గదర్శకమని, విద్యార్థులు యోగా ని జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సెల్ మరియు ఇతర సభ్యుల సహకారం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్, డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉదయగిరిలో అంతర్జాతీయ యోగాంధ్ర, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




**ఉదయగిరి, జూన్ 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో అంతర్జాతీయ యోగాంధ్ర, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల తోటి హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం, అనంతరం మానహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని, ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తారని ఆయన అన్నారు. ప్రజలందరికి కూడా ప్లాస్టిక్ నిరోధిస్తూ ఈనెల నీరు చెట్టులో భాగంగా నీటిని పొదుపు చేస్తూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కరువును పారద్రోలాలని ఈ భూమిని కాపాడుకోవాలని తదితర అంశాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషణ్ ట్రాక్టర్‌తో అంగన్‌వాడీ కేంద్రాలు పర్యవేక్షణ- ఆర్‌జేడీ



**వింజమూరు, జూన్ 21, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ పోషణ్ ట్రాకర్‌తో అంగన్‌వాడీ కేంద్రాలు కార్యకర్తలు, లబ్దిదారులని పర్యవేక్షించడానికి పోషణ్ ట్రాక్ పని చేస్తుందని ఆర్‌జేడీ ఎస్.జయలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాల యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లతో పోషణ్ ట్రాకర్ యాప్ ఈనెల 30వ తేదీ లోపు 100 శాతం వినియోగించే విధంగా చూడాలన్నారు. అంగన్‌శాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు పిల్లలు కౌమర బాలికలు, కౌమర అబ్బాయిల వంటి సమాచారాన్ని సేకరించాలన్నారు. ఖచ్చితంగా లబ్దిదారుల నిర్వహణ చేపట్టాలన్నారు. పౌష్టికాహార పంపిణీ ఆరోగ్య తనిఖీలు, ఇతర సేవలు పంపిణీ పోషణ్ ట్రాక్ పర్యవేక్షిస్తుందన్నారు. పిల్లల పోషకాహార స్థితిని అంచనా వేయడానికి ఎత్తు, బరువు, లింగం, వయసు వంటి సమాచారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరులో పారదర్శకతను పెంచుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫేషియల్ రికగ్నేషన్ చేయాల్సి ఉందన్నారు. ఆహార పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు సాధనాలతో లబ్దిదారులను ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల ఏళ్ల బాలల్లో ఎంత మంది ఆహారం తీసుకుంటున్నారు తప్పనిసరిగా నమోదు చేయాల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పద్మజాకుమారి, సూపర్‌వైజర్లు తేజస్విని, సుహాసిని, నాగేశ్వరమ్మ, సుజాత, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఆరోగ్య సాధనం యోగ



**వింజమూరు, జూన్ 21, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరికి అద్భుత ఆరోగ్య సాధనం యోగానని వింజమూరు గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గ్రంధాలయంలో విద్యార్థులతో యోగసనాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అంటే మనసును ఒకటిగా నిలిపి మనపై మనకు నియంత్రణ కల్పించి ఏకాగ్రత ఆత్మ విశ్వాసమును పెంపొందిస్తుందన్నారు. నిత్యం యోగా చేయడం ద్వారా శరీరానికి మనసుకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగాను ప్రతి మనిషిలో భాగం కావాలని సంకల్పంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెంలో ఘనంగా యోగా కార్యక్రమం



**వలేటివారిపాలెం జూన్ 21, ప్రభాతవార్త :** వ్యక్తిగత ఆరోగ్య రుగ్మతలతోపాటు సామా జిక రుగ్మతలు, సంఘర్షణల నిర్మూలనకు యోగా చక్కని సాధనమని స్థానిక ఎంపీడీవో కె.నరేంద్రదేవ్ అన్నారు. శనివా రం 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని వలేటివారిపాలెం ఘనంగా నిర్వహించారు. సిబ్బంది, విద్యార్దులుతో పలువురు సామాజిక కార్యకర్తలు యోగా చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం, హైస్కూలు, వైద్యశాలలతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని యోగా వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతిఒక్కరూ యోగాను తమ జీవన విధ్యానంలోనూ, ప్రభుత్వవిధానంలో బాగం చేసుకోవాల్సి న ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు. ప్రపంచం నేడు అనేక సంఘర్షణలు, అశాంతికి గురవుతుందన్నారు. ఈ నేపద్యంలో యోగా శాంతిమార్గాన్ని నిర్దేశిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకోసం యోగాను అలవరచుకోవడానికి ప్రభుత్వాలే తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నరేంద్రదేవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివసిద్దప్ప, మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హాస్పిటల్‌కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, నర్సింగ్ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని యోగా విశిష్టతను తెలుసుకోవడమే కాకుండా వివిధ యోగాసనాలు వేశారు. యోగా మాస్టర్ ప్రసన్న కుమార్, సహాయకురాలు అరుణ హాస్పిటల్ సిబ్బందితో యోగాసనాలు వేయించారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక్కో ఆసనం స్వయంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ప్రధమ పాత్ర పోషిస్తుందని చెప్పారు. రోజు వారి జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని, దాని వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. కార్యక్రమం అనంతరం యోగా గురువులను సిబ్బంది సత్కరించారు.

## శాంతినగర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని శాంతినగర్ స్కూల్లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు మనోహార్, ఉపాధ్యా యులు, విద్యార్థులు , శాంతినగర్ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమా ర్‌రెడ్డి మాట్లాడుతు అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో జరుపుకోవడం మనకు గర్వకారణమని అన్నారు. ఈకార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిధిగా రావడం ,ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ , పాల్గోనడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా యోగా గురువులు సూచనల మేరకు వారు యోగాసానాలు వేశారు.

## సంగంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**సంగం జూన్ 21 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో తహసిల్దారు సోమ్లానాయిక్, ఎంపిడిఒ సాలేట్ , యోగా గురువులు యోగా చేశారు. ఈ సందర్బంగా తహసిల్దారు, ఎంపిడిఒ మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఒక్క గంట సేపు యోగా చేయాలని సూచించారు. తద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## 23న జిల్లాలో జరగబోయే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 23న జరగబోవు యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఈరోజు ఆ హామీని మరచి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 23వ తేదీ నెల్లూరు ఓల్డ్ జడ్పీ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు యువత, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి మెమోరాండం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీ వేదగిరిలో నిత్యాన్నదనం



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేదగిరి క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు నిత్య అన్నదానం పథకంనకు విరాళంల ద్వారా శనివారం రూ. 29,286లు వచ్చినట్లు ఈవో వేమూరి గోపి తెలిపారు. వేదాయపాలెం నెల్లూరు వాస్తవ్యులు ఉడాలి నరసింహశాస్త్రి రూ. 20,000లు చెల్లించగా, గూడూరు వాస్తవ్యులు నువ్వూరు మనోహార్ రెడ్డి శ్రీమతి శారద దంపతులు రూ. 5,116లు చెల్లించగా, ఇతర భక్తులు ద్వారా రూ. 4,170లు ఆదాయం వచ్చినట్లు ఈ ఓ వేమూరి గోపి తెలిపారు. విరాళంలు చెల్లించిన వారికి దర్శనం, తీర్థ ప్రసాదములు దేవస్థానం ఆధ్వర్యంలో ఈవో, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది వితరణ చేశారు. అదేవిధంగా అన్నదానం జరిగే సమయములో కార్య నిర్వహణాధికారి ప్రత్యక్షముగా పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## దగదర్తిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**దగదర్తి, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవం దగదర్తి గ్రామంలో శివాలయం నందు పోలీసు స్టేషన్లో జరుపుకున్నారు. దగదర్తి శివాలయంలో కిషోర్ స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు యూత్ వాకర్స్‌కు యోగాసనాలు చేసి వారి చేత చేపించారు. ఈ సందర్భంగా కిషోర్ స్వామి మాట్లాడుతూ యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని, రోగాలు ధరిచేరవని చెప్పారు. పోలీసు స్టేషన్‌లో జంపాని కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో యోగా చేయించారు. ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎస్సై తెలిపారు.

## ఐదేళ్లు ఒకే చోట ఉండి పని చేసిన వైద్యులకు స్థానచలనం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త - వైద్యం :** వైద్య ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీలు ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ బదిలీల కౌన్సిలింగ్‌లో నెల్లూరు నుంచి డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత పాల్గొన్న విషయం తెలిసిందే. జిల్లాలో ఒకే ప్రాంతంలో ఉండి ఐదేళ్లు పని చేసిన వైద్యులకు స్థాన చలనం కలిగింది. బదిలీ అయిన ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేస్తున్నారు. ఈనెల 23లోగా వారికి కేటాయించిన ప్రాంతాల్లో వీరంతా విధుల్లో చేరాల్సి ఉంది.

## కండలేరు గురుకులంలో రాష్ట సీమాట్ డైరెక్టర్ తనిఖీలు



**రాపూరు, జూన్21ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు డ్యాంలో వున్న ఎపిఎస్‌డబ్యూఆర్ఎస్ కాలేజిలో (గురుకులంలో) రాష్ట సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య తనిఖీలు నిర్వహించారు. గురుకులంకు వచ్చిన పి.యం.సీ నిధుల ద్వారా జరుగుతున్న కెమిస్ట్రీ ల్యాబ్ పనులు, ఆట స్థలం, వంటగది, గార్డెన్ ఫెన్సింగ్, ర్యాంపు, తదితర పనులను పరిశీలించారు. అనంతరం కళాశాలలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలసి ఆయన బోజనం చేశారు. విద్యార్ధులలో కళాశాలలో భోదన, వసతి, బోజనాలు తదితర విషయాలపై మాట్లాడారు. గురుకులంలో సౌకర్యాలు, బోధన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భారతి, రాపూరు మండల విద్యాశాఖాధికారులు గుండవోలు శ్రీనివాసులు, జిలానీ భాషా, సిఆర్‌పి , గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

## సమస్యలపై తహసిల్‌దార్‌కు వినతిపత్రం అందజేసిన సర్వే ఉద్యోగులు



**జలదంకి, జూన్21,ప్రభాతవార్తః** తమ సమస్యలను పరిష్కరించాలంటు మండలంలోని విలేజ్ సర్వేయర్లు శనివారం తహసిల్‌దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. స్థానిక కార్యాలయంలో తహసిల్‌దార్‌ను సర్వేయర్లు కలిశారు. ఈసందర్భంగ వారు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి వివరించారు. పలుమార్లు డిపార్ట్‌మెంట్ ఉన్నతాదికారులను కలసి విన్నవించిన ఎందుకనో పట్టించుకోలేదని ఏకరువు పెట్టారు. ప్రధాన సమస్యలను గూర్చి వివరించారు. పరిష్కరించాలంటు వేడుకున్నారు. లేని పక్షంలో న్యాయమైన విన్నపాలకు పరిష్కారం చూపేవరకు పెన్‌డౌన్ చేస్తు శాంతియుతంగ నిరసన తెలిపేందుకు తీర్మానించామని తహసిల్‌దార్‌కు విన్నవించారు.

## చీపుర్లు పట్టిన వైద్యులు



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరులోని డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల నిర్వహించే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైద్యులు, సిబ్బంది చీపుర్లు పట్టారు. డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టారు. అనంతరం వైద్యులు కార్యాలయ సిబ్బంది చేత డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత ప్రతిజ్ఞ చేయించారు. నేను నా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌ను సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల వైద్యులు, సర్వీసింగ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్టు దాతృత్వం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న జయభారత్ హాస్పిటల కు భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్టు వారు 7 లక్షలతో అంబులెన్స్ బహుకరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జైన్ మాట్లాడుతూ అత్యధిక వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను జై భారత్ హాస్పిటల్‌కు బహుకరించడం జరిగిందని పేర్కొన్నారు. సింహపురి వైద్య సేవా సమితి ట్రస్టు పేదలకు చేస్తున్న సేవలను గుర్తించి డయాలసిస్ ఏర్పాటులోను, ఐసీయు నిర్మాణంలోనూ, క్యాజువాలిటీ పునర్ నిర్మాణంలోనూ ఎంతో అభివృద్ధికి కృషి చేశామన్నారు. మధ్య తరగతి వారికి, పేదవారికి జయ భారత్ హాస్పిటల్ సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. కార్పొరేట్ హాస్పిటల్‌ను తలపించే విధంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సింహపురి వైద్య సేవా సమితి ట్రస్టు వైస్ చైర్మన్ బాలు సుబ్బారావు మాట్లాడుతూ చిన్న అంబులెన్స్ లోనే వెంటిలేటర్, ఆక్సిజన్, మానిటర్ ఇతర సౌకర్యాలు కలిగిన విధంగా అంబులెన్స్‌ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సామాన్య పేద తరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో దూర ప్రాంతాలకు అంబులెన్స్ రోగులను చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మిశ్రమలు జైన్, చంపాలాల్ జైన్, పర్సమానల్ జైన్, దిలీప్ జైన్, సింహపురి వైద్య సేవా సమితి కోశాధికారి గుర్రం సుధాకర్, పల్నాటి రామదండు, వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, జయ భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు



**రాపూరు, జూన్21ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా డే వేడుకలను శనివారం రాపూరు మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. శనివారం మండలంలోని 18 సచివాలయాల పరిధిలో గుర్తించిన 150 కేంద్రాలలో ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు యోగా నిర్వహించారు. యంపీడీఓ మారెళ్ళ భవానీ, ఆధ్వర్యంలో ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ఈ యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, పోదుపు మహిళలు, ప్రజా ప్రతినిధులు ఈ యోగాలో ఉత్సాహంగా పాల్గోని యోగాసనాలు నిర్వహించారు. ప్రతి నిత్యం జీవితంలో యోగా ఒక బాగంగా చేసుకోవడం ద్వారా మానశిక, శారీరక రుగ్మతలు దూరమైతాయని పలువురు తెలిపారు. ఈ యోగాలో తహశిల్దార్ లక్ష్మీనరిసంహం, యంఇఓ జి. శ్రీనివాసులు, మండల కార్యలయం సీనియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్, రాపూరు యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు మాజీ సొసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, సొసైటీ సిఇఒ పెంచలనరసింహం, సిడిపిఒ సునంధ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, పోదుపు మహిళలు, పలువరు యువతి యువకులు, పాల్గోన్నారు.

## జలదంకిలో యోగా దినోత్సవ వేడుకలు



**జలదంకి, జూన్21,ప్రభాతవార్తః** 11వ ప్రపంచ యోగా దినోత్సవ సందర్బంగ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగ నిర్వహించిన యోగా సమ్మేళనం శనివారం జలదంకి మండలంలో పండుగ వాతావరణంలో జరిగింది. అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలతోపాటు ఆయా పంచాయతీల పరిధిలోని సచివాల యాలలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదికారులు, కార్యాలయాల సిబ్బంది. స్టూడెంట్స్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల వారు, యువకులు ఈయోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు స్వచ్ఛందంగఈకార్యక్రమంలో పాల్గొనగ, ఔత్సాహికులు రెట్టించిన ఉత్సాహంతో యోగా చేసిన ఫోటోలు నెట్టింట వైరలయ్యాయి. ఈ సందర్బంగ ట్యూటర్లు యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గూర్చి వివరించారు. దైనందిన జీవితంలో రోగాను నేర్చుకోవాలంటు పిలుపునిచ్చారు.

## పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ కారానయలయాల్లో సంబంధిత అధికారులు ప్రతి నెలా మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. అటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, డీలర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు , ఉద్యోగులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం బుచ్చి , కోవూరు మండలంలోని అంగన్‌వాడీ సిబ్బందికి ప్రీ స్కూల్ మెటీరియల్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బలవర్థకమైన పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యనభ్యస్తున్నామని, తల్లిదండ్రులు తమ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ప్రసన్నలక్ష్మి, ప్రమీల, రమణి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపం దువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## చేజర్ల జడ్పి ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం



**చేజర్ల జూన్ 12 ప్రభాతవార్త :** చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు యోగా కార్యక్రమం నెల రోజులు నుండి ప్రభుత్వ అధికారులు ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిదులు మండల అధికారులు కూటమి నాయకులు, యోగా కార్యక్రమంలో పాల్గోని ఆసనాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధికారులు కూటమి నాయకులు రావి లక్ష్మీ నరసారెడ్డి, బత్తల కృష్ణయ్య, గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశ నుంచి యోగా అవసరం



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగా పట్ల పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కారణంగా వారి మేధస్సు మరింత పదును పదునుతుందన్నారు. మానసిక ఒత్తిడి తగ్గించేందుకు యోగా ప్రతి ఒక్కరికీ అవసరమని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు ఆసనాలు గ్రామస్తులను, తల్లిదండ్రులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నిశ్చితార్థ వేడుకకలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** నెల్లూరు బట్వాడి పాలెం సెంటర్‌లో వైఎస్ఆర్సీపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సిద్ధిక్ ద్వితీయ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాబోయే వధువరులను ఆశీర్వదించారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** నెల్లూరు 43వ డివిజన్ పెద్ద బజార్‌లో స్టా బీడీ సంస్థ అధినేత మగ్దుమ్ హుస్సేన్ పెద్ద కుమారుడు మహమూద్ హుసైన్ వురఫ్ చౌదరీ సాబ్ పార్థివదేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. మహమూద్ హుసైన్ వురఫ్ చౌదరీ సాబ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం మహమూద్ హుసైన్ వురఫ్ చౌదరీ సాబ్ కుటుంబ సభ్యులను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఆదాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన న్యాయం చేయలేదు



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ పరిధి పరిధిలోని కనుపర్తిపాడు గ్రామం 295 సర్వే నెంబర్ 1.80 ఎకరాల స్థలానికి సంబంధించి తమకు 1869 నుంచి హక్కులు ఉన్నాయని అహోబిలం మఠం కార్యదర్శి కేసి వరదరాజన్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి తము ప్రతి ఏడాది కిస్తీలు కూడా చెల్లించామన్నారు. 2007 సంవత్సరంలో ఈ పొలం అన్యాక్రాంతమైందని తర్వాత ఆదాల కుటుంబ సభ్యుల చేతికి వెళ్లిందన్నారు. ఈ భూమి అహోబిలం పీఠం సంబంధించి నరసింహ స్వామిని దీనిపై మాజీ పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి చుట్టూ అనేకసార్లు తిరిగిన న్యాయం చేయలేదన్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారించి తమకు అన్ని హక్కులు ఉన్నాయని తేల్చారన్నారు. నరసింహ స్వామి భూమి ఆయనకే దక్కాలన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 21, ప్రభాతవార్త :** యోగా మన జీవిత విధానంలో ఒక భాగం కావాలని యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి. శైలేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని పొట్టేపాలెం గ్రామ సచివాలయ పరిధిలో ఆయన 11వ అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. రూరల్ మండలంలోని 13 సచివాలయాల పరిధిలో 18043 మంది యోగాలో పాల్గొన్నారని చెప్పారు. 127 సెంటర్లలో యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు.

## బిట్రగుంట ఎస్ఐ బదిలీ

**బిట్రగుంట జూన్ 21 ప్రభాతవార్త :** బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పనిచేస్తున్న భోజ్యానాయక్ ను విఆర్ కు బదిలీ చేస్తూ ఆయన స్థానంలో కావలి టూటౌన్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎన్. ప్రభాకర్ ను నియమిస్తూ జిల్లా ఎస్పి కార్యాలయం నుండి శనివారం పోలీస్ స్టేషన్ కు ఉత్తరువులు అందాయి.

## నెల్లూరులో ప్రముఖ సినీనటి వాణిశ్రీ



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగ దినోత్సవంని పురస్కరించుకొని ప్రముఖ సినీ నటి వాణిశ్రీ నెల్లూరు రూరల్ బుజ బుజ నెల్లూరులో శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కి విచ్చేశారు. అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా ది పి.యం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శాకవరపు వేణుగోపాల్, శేషు (ఈఎం) హైస్కూల్ అధినేత బి.ఆదిశేషు ఆధ్వర్యంలో శేషు స్కూల్లో యోగా దినోత్సవ వేడుకలు యోగా గురువు పెంచలయ్య సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా సినీనటి కళాభినేత్రి వాణిశ్రీ యోగా డేని ఉద్దేశించి మాట్లాడుతూ యోగా చేయాలంటే యోగం ఉండాలని, వీధి కొక యోగా స్కూల్ ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగా జీవన విధానంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆమెకి స్కూల్ కరస్పాండెంట్ సన్మానించారు. ఆమెతో పాటు నారాయణ హాస్పిటల్స్ ఎజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి , 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెళ్ళి రమణయ్య, జిజిహెచ్‌అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ బద్దెపూడి సురేంద్ర ,తిశిగేజుగి రాష్ట్ర కార్యదర్శి ఏ.జయప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చాముండేశ్వరి, హెచ్ఎం జశ్వంత్, టిప్పు, ఉపాధ్యాయ బృందం, గ్రామా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగసాధన చేశారు.

## అనధికార మద్యం విక్రయాలపై దాడులు 10 మద్యం బాటిళ్లు స్వాధీనం



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త :** నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ ఎం. శంకరయ్య, నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎ. శ్రీనివాసులు నాయుడు ఆదేశాలమేరకు కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్. శ్రీనివాసులు వారి సిబ్బందితో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నేరముల గురించి శనివారం కావలి పట్టణంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కావలి పట్టణం మానికలవారివీధిలో డి. వంశీకృష్ణారెడ్డి నివాసంలో 750ఎంఎల్ పరిమాణంగల 10 మద్యంబాటిళ్లు మిలటరీకి చెందిన తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అమ్మదగిన, ఆంధ్రరాష్ట్రంనకు సుంకం చెల్లించని అనధికార మద్యం సీసాలు కలిగి ఉండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. డి. వంశీకృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకుని కావలి ప్రొహిబిషన్స్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌నందు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడుల్లో కావలి స్టేషన్ సిబ్బంది అయిన హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారని కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్. శ్రీనివాసులు తెలియచేశారు.

## ఖైదీలు యోగా సాధనచేసి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త :** ఖైదీలు నిత్యం యోగా సాధనచేసి తమ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కావలి సబ్‌జైలు సూపరిండెంట్ కె. చిన్నసుబ్బయ్య తెలియచేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కావలి సబ్‌జైలు ఆవరణంలో సూపరిండెంట్ కె. చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం ఖైదీలచేత యోగాసనాలు వేయించి యోగాపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు కె. శ్రీనివాసరావు, జైలర్ కె. వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డిఆర్. మహేష్, ఖైదీలు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయరంగానికి ఒక రోల్‌మోడల్ ఓలేటి నాగేశ్వరరావు



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త** పాత్రికేయులు ఏ విధంగా ఉండాలో ఆ విధంగా ఉంటూ పాత్రికేయరంగానికి ఒక రోల్‌మోడల్‌గా ఓలేటి నాగేశ్వరరావు కీర్తి గడించారని మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి తెలియచేశారు. వార్త జాతీయ దిన పత్రిక సీనియర్ పాత్రికేయులు, ఆర్యవైశ్య ప్రముఖులు, కావలి శ్రీవాసవి కన్యకాప రమేశ్వరి అమ్మవారి దేవస్థానం అద్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందడంతో సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం కావలి పట్టణం కొత్తబజారులోని ఆయన నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి ప్రగాఢసంతాపాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. సీనియర్ పాత్రికేయులుగా ఓలేటి నాగేశ్వరరావు సమాజానికి, పాత్రికేయరంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. నాగేశ్వరరావు అకాల మృతి జర్నలిజానికి తీరని లోటు అని ఆయన క్రమశిక్షణ కలిగిన పాత్రికేయులుగా జర్నలిజంలో రాణించారని తెలిపారు. నాగేశ్వరరావు మృతి వ్యక్తిగతంగా తనకు కూడా తీరనిలోటు అని 1997 నుండి ఆయన తనకు చిరకాల మిత్రుడుగా ఉన్నారని గుర్తుచేసుకున్నారు. భగవంతుడు ఆయన కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్రలీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, రాష్ట్రమైనారిటి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి షేక్.మస్తాన్, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ ప్రాంగణంలో పెద్దఎత్తున యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు యోగా అనేది వేల సంవత్సరాల క్రితం ఋషులు మనికి వచ్చిన వరం అని ఆమె తెలిపారు. పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా గొప్ప ప్రక్రియ అని తెలిపారు. అలాగే ధ్యానంతో మనస్సు ప్రశాంతతోపాటు, భగవత్‌సాక్షాత్కారానికి దోహద పడుతుందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ పట్టణంలో నిర్వహించడం అక్కడికి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చి పాల్గొనడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా యోగా గురువులు చెప్పిన విధంగా అందరు యోగాసనాలు వేశారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకృష్ణా, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంఇఒ వెంకటరత్నం, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు తాళ్ళ వైష్ణవి, కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి , కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరు సత్యనారాయణ, టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, రామానాయుడు, బిజెపి మండలాద్యక్షులు మనోహర్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు,సచివాలయ సిబ్బంది, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా అద్భుతమైన ప్రక్రియ



**నంగం జూన్ 21 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హౌసింగ్ ఏఇ గౌస్ మొహుద్దీన్,టిడిపి నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి నేతృత్వంలో యోగాసనాలు వేశారు.మాట్లాడుతు పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా అద్భుతమైన ప్రక్రియ అని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం ఒక్క గంటపాటు యోగా చేయాలని సూచించారు. యోగా చేయడం వల్ల అనేక శారీరక రుగ్మతలు పోతాయని చెప్పారు. అలాగే ధ్యానం అనేది భగవత్‌సాక్షాత్కారినికి మార్గం అని వివరించారు.చిన్నతనం నుండి నిత్యం యోగా ఒక్క గంటపాటు చేయాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,ఉపాద్యాయులు, విద్యార్దులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటికో చెట్టు నాటండి- పర్యావరణాన్ని కాపాడండి



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త** వాతావరణ కాలుష్యంలో నుండి బయటపడాల న్నా,పర్యావరణాన్ని కాపాడాలన్నా ప్రతి ఒక్కరు ఇంటికో చెట్టు నాటాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 19 వవార్డు వవ్వేరులో కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి, నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా చెట్టు నాటారు .ఈకార్యక్రమంలో భాగంగా పచ్చదనంపైన అవగాహన కల్పిస్తు భారీ ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని, చెట్లు నాటడంతోపాటు వాటిని పరిరక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరు చెత్తను ఇంటి ముందున్న డ్రైన్‌లో వేయకూడదని, నగర పంచాయితీ వాహనాలు వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. నగర ప్రజలందరు బుచ్చిరెడ్డిపాళెం నగరాన్ని స్వచ్ఛ పట్టణంగా ఉచ్చేందుకు సహకరించాలని అన్నారు.కమీషనర్ బాలకృష్ణా, వైస్ చైర్మన్ యరట పల్లి శివకుమార్‌రెడ్డి,కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, తాళ్ళవైష్ణవి, రాచూరు సత్యం, పుట్టా లక్ష్మీకాం తమ్మ, ఏఇ పూజిత, వెంకటేష్,మెప్మా సీఇఒ నర్మద,తెలుగుదేశం పార్టీనాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## యోగా అనేది పూర్వం నుంచి వాడుకలో ఉంది



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త :** యోగా అనేది పూర్వీకుల నుంచి ప్రతి ఒక్కరూ పాటిస్తున్నారని, యోగా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామిన్నారు. కోవూరులోని రత్నం ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసి ఉన్న శ్రీ కృష్ణ ధ్యాన యోగ భారతి శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం పొందడం జరుగుతుందన్నారు. యోగా సాధన ద్వారా మానసిక ఒత్తిడి నుంచి కూడా బయలపడవచ్చన్నారు. ఉద్యోగంలో పని ఒత్తిడి అధిగమించి ప్రశాంత జీవితం గడపాలంటే యోగా మంచి మార్గమని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థ స్వామి, రత్నం పాఠశాల ప్రిన్సిపాల్ సుప్రజ, నరేంద్రబాబు, యోగా గురువులు పులి గోపాలకృష్ణ, జనార్ధన్, బాల సుబ్రహ్మణ్యం, రమణయ్య, సురేష్‌లు పలు సూచనలు చేశారు.

## లోకేష్‌ను కలిసిన శ్రీధర్‌నాయుడు



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్‌నాయుడు శనివారం విశాఖపట్నంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు.

## వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అల్పాహారం



**కోవూరు, జూన్21 ప్రభాతవార్త** :కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఈ యోగా వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు .. ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సైదాపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం





**సైదాపురం, జూన్ 21, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అధికారులు, సచివాలయ సిబ్బంది శనివారం ఘనంగా నిర్వ హించారు. అదే విధంగా మండలంలోని 19 సచి వాలయం పరిధిలోని 171 కేంద్రాల్లో సుమారు 20 970 మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. సైదాపురంలో ముఖ్య అతిధిగా విచ్చే సిన యోగా శిక్షకురాలు గ్రీష్మకి నగదు బహుమతితో సన్మానించారు.తహశీల్దార్ ఎం.సుభద్ర, మండల వ్యవసాయశాఖాధికారి హైమావతి, ఎంఈఓ-2 సుప్రి య,సచివాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 21 ప్రభాతవార్త:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం ఉదయం యోగాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశిష్ట అతిథిగా పాల్గొన్న కార్యక్రమాన్ని లైవ్ కవరేజ్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా యోగా గురువులు ఆధ్వర్యంలో వివిధ రకాల యో గాసనాలను శిక్షణ ద్వారా నగరపాలక సిబ్బంది చేత అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నలంద వరల్డ్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జూన్ 21 ప్రభాతవార్త** కావలి పట్టణం వెంగళరావునగర్‌నందు నలంద వరల్డ్ స్కూల్‌ను శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రత్యేక అతిధిగా పాల్గొని నూతనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. విదేశాల స్కూల్స్‌లో జరిగేటటువంటి ప్రోగ్రామ్స్ కావలి పట్టణంలో నడపడం ఎంతో ఆనందదాయకమైన విషయమని తెలిపారు. విద్యార్థులు కాలాన్ని వృథాచేసుకోకూడదని, మీకోసం, మీ తల్లి దండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని తెలిపారు. దానికి మీరిచ్చే బహుమతి బాగా చదువుకుని, ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగం సంపాదించాలని తెలియచేశారు. విద్యార్థులకు మార్కులకోసం కాకుండా మంచి నైతికవిలువలతో కూడిన విద్యను అందించి వారిని భావిభారతపౌరులుగా తీర్చిదిద్ది కావలి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నలంద విద్యాసంస్థల అధినేత ఎండి.మజహర్ మాట్లాడారు. గత 36 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించామని తెలియచేశారు. అనేక సంవత్సరాలు రాష్ట్ర, జిల్లా, పట్టణస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనపరిచామని తెలియచేశారు. డైరక్టర్ ఎండి.ఫహీమ్ మాట్లాడారు. కావలి పట్టణంలాంటి ప్రాంతాలలో ఇలాంటి కరికుల్యామ్ ప్రారంభించిన ఏకైక విద్యాసంస్థ నలంద అని తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌ను మంచి ప్రణాళికతో ముందుకు నడుతామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫరీదాబేగం,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తహసిల్దార్



**కొడవలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక తహసిల్దార్ కె. స్ఫూర్తిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములపై ఆక్రమణ చేస్తే పై అధికారులకు తెలియపరచి కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరూ సంబంధిత సచి వాలయంలో నమోదు చేసుకుని వీఆర్వోలను సంప్రదించాలి ఆన్లైన్ ప్రకారంగా రేషన్ కార్డ్ పొందడం జరుగుతుందన్నారు.

## యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



**కావలిరూరల్, జూన్21 ప్రభాతవార్త** ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతి ఒక్క రూ యోగాను జీవితంలో ఒక భా గంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియం నం దు కావలి పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున విచ్చేసినవారితో స్టేడియం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని విశాఖపట్నంలో జరుగుతున్న యోగా కార్యక్రమాన్ని తిలకిస్తూ యోగాసనాలను వేయడం జరిగింది. అనంతరం దగుమాటి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో వైజాగ్‌లో జరుగుతున్న యోగా కార్యక్రమంలో దేశప్రధాని నరేంద్రమోడి, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగిందని తెలియచేశారు. యోగా అనేది మనిషిలో ఒక భాగం కావాలని మానసిక ఒత్తిడి నుంచి బయటకి రావడానికి, శరీర ఆకృతిని పెంచుకోవడానికి, శరీరంలో ఉన్న రుగ్మతలను తొలగించుకోవడానికి, సమస్యలనుంచి బయటపడడానికి ఆరోగ్యానికి ప్రధానమైనటువంటి సూత్రంగా యోగా పనిచేస్తుందని తెలియచేశారు. జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించి శనివారానికి 11వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించబోతున్నామని తెలియచేశారు. కొన్ని కోట్లమంది ఒకేసారిగా ఆంధ్రప్రదేశ్‌లో చేసినటువంటి యోగాకు ఒక వరల్డ్‌రికార్డును ఆంధ్రప్రదేశ్ సృష్టిస్తూ రెండవ విధంగా 5లక్షల మందితో ఒకే ప్రాంతంలో ప్రధానమంత్రి చేతులమీదుగా జరగడం మరొక గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ సన్నివంశీకృష్ణ, కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, కావలి డీఎస్పీ పి.శ్రీధర్, యోగా గురువులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## యోగాతో శారీరిక మానసిక ఉల్లాసం

### - సీఈవో జగదీష్ పటేల్ వెల్లడి



**ముత్తుకూరు, జూన్ 21, ప్రభాతవార్త** యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని మానసిక ఉల్లాసంతో పాటు వ్యక్తి యొక్క అంతర్గత పరివర్తనకు మంచి మార్గం అని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన యోగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ, క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరకంగా మరియు మానసికంగా నాణ్యమైన మార్పులను తీసుకురావచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ఒక దినచర్యగా చేపట్టాలన్నారు. ఈషా ఫౌండేషన్ సభ్యులైన తేజేషా దండు, ఆయిషా షేక్ బ్రహ్మ, పోర్టు ఉద్యోగులు కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## ఆసనం.. ఆరోగ్య సోపానం



**పొదలకూరు, జూన్ 21, ప్రభాతవార్త** మనసుకు ఉత్తేజాన్నిచ్చి, శరీరాన్ని చైతన్యపరిచి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేదే యోగా. ఈ ప్రాచీన అపూర్వ విద్యను అందరికీ చేర్చడం ద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025 పేరుతో మహా క్రతువు చేపట్టింది. నెల రోజులుగా ప్రతి ఒక్కరిని ఈ యజ్ఞంలో భాగస్వామ్యం చేసింది. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు, మండల అధికారులు, టీడీపీ నాయకులు సమిష్టిగా స్థానిక డీఎన్ ఆర్ జెడ్పీ హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు నాగార్జున ఇంగ్లీషు స్కూల్, విజ్ఞాన్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఏ.సుబ్బారావు, జీ.ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో శుభ్రం పరిశుభ్రం



**నెల్లూరు కలెక్టరేట్,జూన్ 21,ప్రభాతవార్త** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా ,ప్రతినెల మూడవ శనివారం జరుపుకుంటున్న సందర్భంగా నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఉదయభాస్కర్, ఏవో విజయకు మార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బందితో కలెక్టరేట్ ఆవరణం మొత్తం శుభ్రం చేయించి పరిసరాలు మొత్తం శుభ్రపరి చారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించండి



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 21, ప్రభాతవార్త** ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నెల్లూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్‌లో ఉన్న పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో ఆ శాఖ డీడీ, డాక్టర్ టి.సోమయ్య ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం ప్రతి నెల మూడవ శనివారం తమ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జంతు ప్రేమికులు రైతులకు, నీటి సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.మాలకొండయ్య, ఎస్కే షాజాద్ అహ్మద్, స్రవంతి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ళల్లో ఆగని చోరీలు

**బిట్రగుంట జూన్ 21 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కావలి శ్రీవెంకటేశ్వరపాలెం రైల్వే స్టేషన్ ల మధ్య రైళ్ళల్లో చోరీలు అధికంగా జరుగుతున్నాయి. జిఆర్పి, ఆర్పిఫ్ వ్యవస్థ లు ఉన్న ఈ చోరీలు జరుగుతూనే ఉన్నాయి.ఈ నెల 19 వ తేది వేకుజామున సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్లే పద్మావతి సూపర్ ఫాస్ట్ రైలులో ఎస్2,ఎస్4,ఎస్5 బోగిల్లో ముగ్గురు మహిళలు నుండి సుమారు 40గ్రాములు బంగారు నగలను దోచుకొని వెళ్లారు. కావలి శ్రీ వెంకటేశ్వరపాలెం రైల్వే స్టేషన్ లమధ్య రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండటంతో రైలు వేగం తగ్గి వెలుతుండటంతో అదును చూసి దొంగలు చోరికి పాల్పడ్డారు. గతంలో శ్రీవెంకటేశ్వరపాలెం రైల్వే స్టేషన్ వద్ద సిగ్నల్ టాపరింగ్ చేసి వివిధ సూపర్ఫాస్ట్ రైళ్ళల్లో చోరీలు జరగడంతో రైల్వే, రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులు హడావుడి చేసి చోరీలు అరికడతామని చెప్పారు. కాని మరల చోరీలు ఆగటంలేదు. ముఖ్యంగా జాతీయ రహదారి ప్రక్కన ఉన్న రైల్వే స్టేషన్లు లక్షంగా కనిపెట్టి చేస్తున్నారు. ముందుగా ఆయా స్టేషన్లలో రిక్కీలు నిర్వహించి ప్రయాణికులునగలను దోచేస్తున్నారు. కేసులు అయితే నమోదు అవుతున్నాయి గాని, రికవరీలు లేవు. రైళ్ళల్లో చోరీలు అరికట్టాలంటే జిఆర్పి, ఆర్పిఫ్, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం సమిష్టి గా సమన్వయం తో పనిచేస్తే గాని ఉండదు. అయితే ఈ దిశగా పనిచేసి ప్రయాణికులలో అబద్రతాబావాన్ని తొలగించాల్సిన అవసరం ఎంతయినా ఉంది

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు),జూన్21ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్ల తో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మ వార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలం కరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజ న,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఎఇవినోద్, సిబ్బంది నరసింహ,వెంక ట సుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్ర ధానా ర్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశిస్వామి, మధు స్వామి,వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

## జెడ్పీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 21, ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ,ప్రతినెల మూడవ శనివారం జరుపుకుంటున్న సందర్భంగా నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయం లో జడ్‌పీసీ ఈ ఓ,మోహన్‌రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్ పీ కార్యాలయం సిబ్బందితో జెడ్పీ ఆవరణం మొత్తం శుభ్రం చేయించి పరిసరాలు మొత్తం ,శుభ్రపరిచారు అనంతరం జడ్‌పీ శిబంది చే సీఈఓ ప్రతిజ్ఞ కాయించారు. ఈ కార్యక్రమంలో జడ్ పీ కార్యాలయం శిబంది తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో యోగా వేడుకలు



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో యోగాం ధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. యోగ సాధకులు గొల్ల నపల్లి శ్రీదర్‌శర్మ, నేలనూతల బాస్కర్ రామూర్తి యోగా శిక్షణ ఇచ్చారు. యోగా చేయడం వల్ల వచ్చే లాభాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, జొన్నవా సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, ఆలయ అర్చకులు,వేద పండితులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర లక్ష్యం : ఎమ్మెల్యే





**వింమూరు, జూన్ 21, ప్రభాతవార్త** ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర లక్ష్యం అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్క రించుకుని వింజమూరులో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తుందన్నారు. ఈ రోజు యావత్ ప్రపంచ మంతా మన ఆంధ్రప్రదేశ్ వైపు ముఖ్యంగా విశాఖపట్నం వైపు చూడడం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రానికి విచ్చేసి యోగాంధ్రలో పాల్గొని దేశం మన వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. యోగాను రోజు వారి దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని, మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగానే సరైన మార్గం అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. యోగా ప్రాముఖ్యత వివరించారు. యోగా చేయడం ద్వారా వచ్చే ఫలితాలను తెలియజేశారు. యోగా అనేది శారీరకంగా, మానసికంగా దృఢంగా నిలబెట్టే ప్రాచీన భారతీయ సంపద అని, దీనిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించి యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహద పడుతుందన్నారు. జీవితంలో ఒత్తిడిని జయించాలంటే యోగా సరైన మార్గం అని ఎమ్మెల్యే కాకర్ల తెలిపారు. అనేక ఆలయాల, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన ఈ యోగా కార్యక్రమాలు అధికారులు, స్థానిక యువత ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారని ఎమ్మెల్యే తెలిపారు.